# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 30 - మే - 2025 : పేజీలు 8


## మడకశిర ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ఆకస్మిక తనిఖీ

### రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ విజిలెన్స్ అధికారి డాక్టర్ బిసి కె నాయక్




**మడకశిర,మే 29,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ను గురువారం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ విజిలెన్స్ అధికారి డాక్టర్ బిసి కె నాయక్ ఆకస్మిక తనిఖీ చేసారు. విజిలెన్స్ అధికారితో పాటు నంద్యాల డిసిఎచ్ఎస్ డాక్టర్ లలితలు కలసి ఆస్పిటల్ లోని ఓపి విభాగం,ల్యాబ్ రూమ్ ను వారు పరిశీలించారు. ల్యాబ్ సిబ్బందితో వారు మాట్లాడుతూ ల్యాబ్‌లో రోగులకు సంబంధించిన అన్ని పరీక్షలను

మిగతా 2లో

# రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబే ఒక బ్రాండ్

✦ పార్టీ కార్యకర్తలకు నారా లోకేష్ ఒక సూపర్ పవర్ ✦ ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ



**అనంతపురం 29 మనంన్యూస్ :** కడప జిల్లాలో మహానాడు వేదికపై రాష్ట్ర అభివృద్ధితోపాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం గురించి రాష్ట్ర ప్రగతి పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ చేసిన ప్రసంగం ఎంతో అద్భుతమని, భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధితో పాటు తెలుగుదేశం పార్టీలో పార్టీ పునఃనిర్మాణంపై

మిగతా 2లో







# 'సే ట్రీస్'లో 'హ్యాండ్స్' చేతివాటం

అనంతపురం జిల్లా గుత్తి కేంద్రంగా కానసాగుతున్న 'హాండ్స్' స్వచ్ఛంద సంస్థ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. స్వచ్ఛంద సంస్థ ముసుగులో బినామీల పేరిట స్థిర ఆస్తులను కూడబెడుతున్న 'హాండ్స్' అక్రమాలను వరుస కథనాలతో పాఠకుల ముందుకు తీసుకురావడం విధితమే. ఇందులో భాగంగా నేడు రెండో కథనంగా 'సే ట్రీస్'లో చేతివాటం ప్రదర్శించి 'హాండ్స్' పొందుతున్న ప్రయోజనాలపై ప్రత్యేక కథనం. మరో అంశంపై రేపు మూడో కథనం.







**అనంతపురం మే 29 మనంన్యూస్ :** బెంగళూరులోని సి503, కాం కోడ్ మిడ్ వేసిటీ అపార్ట్మెంట్, బసవపుర రోడ్డు కార్యాలయంగా ఉన్న 'సే ట్రీస్ ఎన్విరాన్మెంటల్ ట్రస్ట్' లక్ష్యం, గుత్తి కేంద్రంగా కొనసాగుతున్న 'హాండ్స్' స్వచ్ఛంద సంస్థకు ఆదాయ వనరుగా మారింది. 'సే ట్రీస్' లక్ష్యం ఆగ్రో ఫారెస్ట్రీ వ్యవసాయ విధానాల్లో వృక్షాల పెంపకాన్ని సమగ్రంగా అనుసంధానించడం. వివిధ వృక్షజాతులను నాటడంతో నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావం తగ్గించేందుకు

మిగతా 2లో

- ఫేక్ సర్టిఫికెట్లతో అనుయాయులకే ఉద్యోగాలు
- సొంత స్థలాల్లో మొక్కల పెంపకం
- బోగస్ పత్రాలను సృష్టించి 'సే ట్రీస్' నుంచి అద్దె వసూలు
- అవకాశం ఉన్న అన్ని రకాల అడ్డదారుల్లో 'సే ట్రీస్' నుంచి ఆదాయం

## కబ్జా అవుతున్న పలు చెరువులు

- పట్టించుకొనే శాఖ అధికారులు ఎవరు.?
- నానాటికి కుదించుకొని పోతున్న చెరువు లోతట్టు ప్రాంత విస్తీర్ణం స్థలం
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు
- పట్టించుకోని ఆ శాఖ అధికారులు
- కబ్జాకుగురైన చెరువులను సర్వే హద్దులు కొలతలతో నెగ్గ తేల్చాలి
- చెరువులను రి సర్వేలులో అధికారులు కొలతలు వేయాలి



మిగతా 2లో

**కుందుర్పి,మే 29,మనంన్యూస్:** ఆనాడు మన పూర్వీకులు శ్రీకృష్ణదేవ రాయలు పరిపాలన హయమంలో రైతులకు పంటలు అభివృద్ధి కోసం కుంటలు ,చెరువులు, తవ్వించడం, మొక్కలను , పెంచడం, లాంటి పలు సేవా కార్యక్రమాలను ఆనాడే చేపట్టి బావి భవిష్యత్తు తరాల కోసం వీరు సమాజానికి ఆదర్శంగా స్ఫూర్తిదాయకంగా నిలిచారు. మండలంలోని కుందుర్పి మలయనూరు , శ్రీమజ్జన పల్లి,నిజవల్లి బసాపురం, ఆపిలేపల్లి, రుద్రంపల్లి,గ్రామాలలోఏడు చెరువులు నిర్మించినారు. ఆనాడు కుందుర్పి చెరువునుకు మండ్లీ చెరువు అని, నిజవళ్ళికి మల్లేశ్వర చెరువు అని, మలయానూర్‌కు చోళరాజు రాయుని చెరువుని, ఆపిలేపల్లికి

# రైతులు వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలి



**అనంతపురం, మే 29 మనం బ్యూరో :** రైతులు వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం బుక్కరాయ సముద్రం మండలంలోని దెయ్యాలకుంటపల్లి, వెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వికసిత కృషి సంకల్ప అభియాన్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలైందని, ఖరీఫ్‌లో వేసుకున్న పంటలలో సాంకేతికత ఎలా వాడాలి, దాని నుంచి మంచి ఫలితాలు ఎలా తీసుకోవచ్చు, ఎరువులు సమతుల్యంగా వాడడం, రైతుకు కావాల్సిన యాంత్రికరణ సమా చారం, తదితర అంశాలపై ఈ కార్యక్రమం కింద రైతులతో శాస్త్రవేత్తలు నేరుగా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో 700 జిల్లాలలో

మిగతా 2లో



## మడకశిర ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ఆకస్మిక తనిఖీ





సక్రమంగా నిర్వహిస్తున్నారా,ల్యాబ్‌లో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూఅడిగితెలుసుకున్నారు.ల్యాబ్‌లో రోగులకు నిర్వహిస్తున్న వివిధ పరీక్షల నమోదు పుస్తకంను తనిఖీ చేసారు.ఓపి విభాగంలో రోగులకు ప్రభుత్వ వైద్య సేవలు సక్రమంగా అందిస్తున్నారా? మందులు పంపిణి,ల్యాబ్ పరీక్షలు అందిస్తున్నారాఅంటూఆరాతీశారు.ఆస్పిటల్‌లోనివివిధవైద్య సేవల విభాగలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆస్పిటల్ కార్యా లయంలో వారు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆస్పిటల్‌లో రోగులకు సకాలంలో ప్రభుత్వ వైద్య సేవలు సక్రమంగా అందుతు న్నాయా?, రోగులకు సంబం దించిన అన్ని పరీక్షలు,సౌకర్యాలు అందుతున్నాయా అంటూ సెక్షన్ వారీగా వారు ఆరా తీశారు.ఆస్పిటల్ వైద్యులు,అధికారులు,సిబ్బంది వివరాలను వారు అడిగితెలుసుకున్నారు.ఈకార్యక్రమంలోఆస్పిటల్ సిఎస్ఎస్ డాక్టర్ బి.శశిరేఖ, సిఎస్ అర్ఎంఓ డాక్టర్ టిఎస్ దివాకర్,జనరల్ మెడిషన్ డాక్టర్ ఎం.వెంకట రమణ నాయక్,జనరల్ సర్జన్ డాక్టర్ పి.ప్రభాకర్ నాయుడు,సిఏ ఎస్ డాక్టర్ ఎస్.అమర్నాథ్, సిఏఎస్ డెమో డాక్టర్ కె.కాశీవిశ్వనాథ్,సి ఏఎస్ జనరల్ డాక్టర్ బి.భార్గవ్,ఎం.భాస్కర్ తదితరులు ఆస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబే ఒక బ్రాండ్

తీసుకున్న నిర్ణయాలు కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సవాన్ని ఇస్తోందని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ తెలిపాడు . మహానాడు కు ప్రజల్నించి అనూహ్య స్పందన లభిస్తోందని, జగన్ పాలన మొత్తం అవినీతిమయమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు బ్రాండ్ గా నిలుస్తారని తెలిపారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సూపర్ పవర్ అని అభివర్ణించారు. కోటి మందికి పైగా సభ్యత్వం కలిగిన కార్యకర్తల సైన్యం తెలుగుదేశం పార్టీకి ఉండడం కొండంత బలమని, దేశ చరిత్రలో ఒక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక రికార్డు సంపాదించుకుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూనే కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచిస్తున్న నాయకుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ అగ్రస్థానంలో నిలుస్తారని కొనియాడారు.

## ‘సే ట్రీస్’లో ‘హ్యాండ్స్’ చేతివాటం

మొదటిపేజీ తరువాయి...

కార్బన్ నిలువలను పెంచేందుకు ఇది దోహదపడుతుంది. స్థిరమైన ఉపాధిని అందించడంతోపాటు వ్యవసాయ, అటవీ అభివృద్ధి మరియు పర్యావరణ సమతుల్యం పెంపొందించడానికి ‘సే ట్రీస్’ దోహదపడుతుంది.

**‘హ్యాండ్స్’కి ఎక్కువ లబ్ధి..**రైతులకు ‘సే ట్రీస్’కు మధ్య పని చేస్తున్న హాండ్స్ సంస్థ అడ్డదారుల్లో ‘సే ట్రీస్’ నుంచి అన్ని రకాలుగా ప్రయోజనం పొందుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. విశ్వస నీయ వర్గాలు తెలిపిన ప్రకారం.. ‘సే ట్రీస్’లో పనిచేయడం కోసం నియమించుకున్న సిబ్బందికి అర్హతలు లేకపోవడంతో ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగులను నియమించుకున్నారు. మొక్కలు నిలువ ఉంచడం కోసం ఫేక్ అగ్రిమెంట్లు తయారు చేసి ‘సే ట్రీస్’ నుంచి అద్దె తీసుకుంటున్నారు. కార్యాలయానికి కూడా అద్దె తీసుకోవడానికి రికార్డులు సృష్టించారు. గతంలో మొక్కలు అందజేసిన రైతుల నుంచి కూడా డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది.

# కబ్జా అవుతున్న పలు చెరువులు

ముసలి కోనేటి నాయుడు చెరువు నామ కరణం పెట్టారు.వీరి సారథ్యంలో చెరువును నిర్మించినట్టు సమాచారం తెలుస్తుంది. నాడు ప్రకృతి సహకరించడంతో వర్షాలు సకాలంలో పడగా పొలాల్లో వరి, రాగి, ఇతరత్రా పంటలు సాగు చేసి ఆహార ధాన్యాలను పండించేవారు రైతన్నలు. అయితే మండలంలోని చెరువులో లోతట్టు ప్రాంతాల్లో స్థలం స్వార్ధపరులు కబ్జాకు గురి అవుతున్నాయి. రైతుల తెలిపిన వివరాలు మేరకు సుమారుగా రుద్రంపల్లెలో 20 నుంచి 25 ఎకరాలును బసాపురం 15 నుంచి20 ఎకరాలు, నిజవళ్ళిలో 15,20 ఎకరాలు, మలయానూర్ 20 ఎకరాలు , కుందుర్పిలో 20 నుంచి 25 ఎకరాలు, శినమజ్జన పల్లిలో ఐదు ఎకరాలు కబ్జాకు గురైందని ఆయా గ్రామస్తులు ద్వారా సమాచారం తెలిసింది. సర్వే అధికారులు కొలతలు హద్దు లు వేస్తే ఎంత కబ్జా అయింది లేనిది నిజానిజాలు తెలియాల్సివుంది. వీటిని పరిరక్షించాల్సిన సంబంధిత అధికారులు చూచిచూడినట్టు వ్యవహరి స్తున్నారు. అయితే నానాటికి స్వార్ధపరులు చేతుల్లోకి చెరువుల లోతట్టు ప్రాంతం స్థలం కుదించుకొని పోతుంది అనడంలో సందేహం లేదు. దీంతో అన్నదాతలు చెరువుల స్థలం కబ్జాకు గురికాగా ఆందోళన చెందుతున్నారు. చెరువు విస్తీర్ణంలు కబ్జాకు గురి అవుతున్న పట్టించుకునే అధికారి ఎవరని సూటిగా రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం పలువురు స్వార్ధపరుల వల్ల చెరువు స్థలమును ఇతరులు చేతుల్లోకి అన్యాక్రాంతంకు గురి అవుతున్నాయని రైతులు ప్రజలు బహిరంగంగా చర్చించుకొంటున్నారు. తద్వారా రైతులు తరిపొలాల్లో వేపుగా కంప చెట్లు పెరగగా నీటి సౌకర్యం చెరువులో లేమితో సాగుకు నోచుకోవడం లేదు. అప్పటిలోనే భూగర్భ జలాలు పెంపు కోసం చెరువులను కుంటలను తవ్వించడం లక్ష్యం బాగుంది. లక్ష్యం అయితే బాగుంది. కార్యాచరణలో ఆ లక్ష్యం నీరుగారుతుంది అనడం సందేహం లేదు. కానీ ప్రభుత్వాలు లక్షలు వెచ్చించి రైతు శ్రేయస్సు కోసం ఆచరణలో చెక్కడ్యాంలు, వంకల్లో ప్రభుత్వం ఇప్పట్లో పారంపండ్లను నిర్మించారు. ఇటీవల చెరువుల అభివృద్ధి దిశలో పయనించడానికి రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘం ఎన్నికలను ప్రభుత్వం చేపట్టింది. మండలంలో నిజవల్లి, కుందుర్పి, మలయనూరు, మూడు, గ్రామాలకు చెరువు సాగునీటి సంఘం ఎన్నికలును ప్రభుత్వ జరిపారు. సాగు నీటి సంఘం కమిటీలను అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు కమిటీ సభ్యులుగా 9 మందిని ఎన్నుకున్నారు. రెవెన్యూ రికార్డు లెక్కల ప్రకారం మండలంలో ఏడు చెరువులకు సంబంధించిన సర్వే నంబర్లు ఎంత చెరువు లోతట్టు విస్తీర్ణం స్థలం కలదు, ఆయ కట్టు విస్తీర్ణం బయట రైతులు సాగు విస్తీర్ణం ఎంత కలదు అన్న వివరాలను అడగగా డిప్యూటీ తహసీల్దార్ ,ఆర్,తిప్పేస్వామి వెల్లడించిన జాబితా మేరకు వివరాలు ఇలా. రుద్రంపల్లి చెరువు సర్వే నంబర్ 148లో చెరువులో లోతట్టు విస్తీర్ణం 133. 84 ఎకరాలు సెంట్లు కలదని, ఆయ కట్టు బయలు రైతు సాగు విస్తీర్ణం 51,00 ఎకరాల విస్తీర్ణం కలదు. బసాపురం సర్వేనెంబర్ 170లో 225- 92 సెంట్లు, విస్తీర్ణం, ఆయ కట్ట విస్తీర్ణం 91 ఎకరాలు కలదు. అప్పిలేపల్లి సర్వే నంబర్ 24లో 138 59 సెంట్లు లోతట్టు స్థలం, ఆయకట్టు 55 ఎకరాలును. నిజవళ్ళి సర్వేనెంబర్ 125లో లోతట్టు విస్తీర్ణం 211-84 సెంట్లు, 195 ఎకరాలు ఆయ కట్టు విస్తీర్ణం ఎకరాలు కలదని పేర్కొన్నారు. మలయనూర్ సర్వే నంబర్ 235లో 512 ఎకరాలు, ఆయ కట్టు 622 ఎకరాలును, శ్రీమజ్జనపల్లి సర్వేనెంబర్ 49-1లో 115 - 70 సెంట్లు , 77 ఎకరాలు ఆకట్టు విస్తీర్ణం పొలం కలదు. కుందుర్పిలో 290-1,290-2,లో248-40 సెంట్లు, 199 ఎకరాలుసాగు విస్తీర్ణం కలదు. మండలంలో మెత్తం చెరువుల లోతట్టు విస్తీర్ణం 1971 ఎకరాలు, ఆయ కట్టు విస్తీర్ణం పొలం 1290 ఎకరాలు కలదని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ సర్వే లో సర్వే హద్దులు పకడ్బందీ కొలతలు చూపేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్యాక్రాంతం గురైన చెరువు లోతట్టు ప్రాంతం విస్తీర్ణంను పరి రక్షణకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అధికారులు చెరువుల కబ్జాపై ఏమేరకు చర్యలు చేపడతారు వేచి చూద్దాం మరి. చెరువుల కబ్జా విషయం పైన స్థానిక తహసిల్దార్ ను విలేకరి వివరణ కోరగా, చెరువులు కబ్జా అయినట్టు తన దృష్టికి సమాచారం నావరకు రాలేదని, ఎవరైనా రైతులు చెరువు లోతట్టు విస్తీర్ణంను కబ్జాకు గురైనట్టు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రైతులు వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలి

2,000 కంటే ఎక్కువ శాస్త్రీయ బృందాల భాగస్వామ్యం, నూతన సాంకేతికత ప్రభుత్వ పథకాలపై సమాచారం, రైతుల అభిప్రాయాలు, ఆవిష్కరణ డాక్యుమెంటేషన్ కోసం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమం జూన్ మొదటి వారం వరకు ఉంటుందని, రోజుకు రెండు గ్రామాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తారన్నారు. ప్రైమరీ సెక్టార్ పరిధిలో వ్యవసాయ, ఉద్యాన, ఏపీ సీడ్స్, తదితర వ్యవసాయ అనుబంధ శాఖల పరిధిలో కొద్దిరోజుల కిందట ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు వర్షం ముందస్తుగానే పడిందని, మళ్లీ మధ్యలో అంతరం ఇచ్చి జూన్ 1 వారం నుంచి వర్షం వస్తుందని, సకాలంలో వర్షం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. గతఏడాది 40 శాతం ఎక్కువ పడిందని, ఈసారి 40 శాతం వరకు ఇప్పటికే ఎక్కువ ఉందని, వర్షం ఎక్కువగా రావడం వల్ల భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. వర్షాధారం కింద పంటలు సాగు చేయడం వల్ల పంటలను నష్టపోవడం జరుగుతుందన్నారు.రైతుల వినూత్నంగా ఆలోచించి పంటల సాగు చేయాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతుల వద్దకే వెళ్లి ఖరీఫ్ 2025 పంటల సాగులో రైతులు పాటించవలసిన మెలకువలు తెలియజేయడం జరుగుతుందన్నారు. రైతులు దీన్ని గమనించాలన్నారు. జిల్లా యంత్రాంగం కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.కాల్ సెంటర్ కు కాల్ చేస్తే సమస్య తెలియజేస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం వికసిత కృషి సంకల్ప అభియాన్, కిసాన్ సారథి కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి, ఇంచార్జి జిల్లా ఉద్యాన అధికారి, ప్రకృతి వ్యవసాయం డిపిఎంలు ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలను, ఉపయోగాలను వివరించారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎస్.ఎన్.మహేశ్వరి, రెడ్డిపల్లి ప్రధాన శాస్త్రవేత్త డా.రాజన్న, శాస్త్రవేత్త డా.శశికళ, ఇంచార్జి జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్ ఖాన్, ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మానాయక్, ఆత్మ పిడి మద్దిలేటి, ఏపీ సీడ్స్ డిఎం సుబ్బయ్య, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, వెటర్నరీ ఏడీ రత్నకుమార్, తహసీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఓ, ఎడిఎలు, ఏఓలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన ధర్మవరమే లక్ష్యంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ చర్యలు

### మంత్రి సహకారంతో ధర్మవరంలో పరిశుభ్రతకు నడుం బిగించిన మునిసిపాలిటీ

**ధర్మవరం మే 29 మనం న్యూస్ :**
ధర్మవరం డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది.రాష్ట్ర మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మునిసిపాలిటీ వారు పూడికతీత కార్యక్రమం చేపట్టారు.గత పాలకుల నిర్లక్ష్యం, అవినీతి పరిపాలన కారణంగా పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నమై,



ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ పరిస్థితిని సవాలుగా తీసుకున్న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మునిసి పాలిటీ అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రధాన కాలువలలో పూడికతీత పనులు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని గురువారం మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ఇతర మునిసిపల్ అధికారులు కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ కాలువలు శుభ్రంగా లేకపోవడం వల్లే ప్రతి వర్షాకాలంలో నీటి నిల్వలు, చెత్త, మురికి ప్రవాహం వంటి సమస్యలు ఉద్భవిస్తున్నాయన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఈ డ్రైనేజీ శుద్ధి పనులను అత్యవసరంగా చేపట్టడం జరిగిందన్నారు. పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయడం తమ ప్రధాన లక్ష్యమ



న్నారు. ఇటీవల కాలంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం పట్టణంలో అనేక మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయన్నారు.. ఈ పూడికతీత పనులు కూడా ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన చర్యల్లో ఒక భాగమని హరీష్ బాబు పేర్కొన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ధర్మవరం పట్టణాన్ని శుభ్రమైన, ఆరోగ్యకరమైన నివాస ప్రాంతంగా మార్చే దిశగా తమ ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బందితో పాటు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, జూటూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆర్డిటి మీద కక్షని విరమించుకోవాలి



**అనంతపురం మే 29 మనంన్యూస్:** అనంతపురం జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య వారి కార్యాలయం నందు ఆర్డిటి సంస్థ పరిరక్షణకై సేవ్ ఆర్డిటి-సేవ్ అనంతపురం దీక్షని చేస్తున్న మాజి ఎంపీ తలారి రంగయ్యకు వైస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ తో కలసి నాయకులు మద్దతు తెలిపారు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎనలేని సేవ చేశారని దళిత,గిరిజన,బడుగు,బలహీన వర్గాలకు అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అంతేగాక ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేదల కోసం కార్పొరేట్ ఆసుపత్రులలో దక్కని వైద్యం కూడా ఈరోజు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఇంతకాలం అందించారని పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల కోసం కార్పొరేట్ కాలేజీలలోవిద్యాభ్యాసంకోసం కోట్లాది రూపాయల ఖర్చు చేసి వేలాది మంది విద్యార్థులను విద్యార్థినీల ను ఆర్డిటి సంస్థ ముందుకు వచ్చి చదివించిందని అలాంటి ఆర్డిటి సంస్థకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్‌సిఆర్ఏ నిలుపుదల చేయడంతో కొన్ని సంవత్స రాలుగా పేదలకు సంజీవినిలా ఉన్న ఆర్ డి టి సంస్థ సేవలు నిలుపుదల కావడంతో ఎంతోమంది పేదలు, విద్యార్థులు నష్టపోతారని ఇప్పుడు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల పరిస్థితి కూడా అగమ్య గోచరంగా ఉన్నదని విద్యార్థి నాయకులు కూటమి ప్రభుత్వంపై వాపోయారు తలారి రంగయ్యమాట్లాడుతూఇలాంటిపరిస్థితులు ఉండ కూడదనే ఉద్దేశంతో జూన్ 4 నుంచి 16 రోజుల పాటు నిర్విరామంగా ఆర్డిటి ప్రారంభమైన చోటు గోంచితాండ నుంచి కళ్యాణదుర్గం నియో జకవర్గం అన్ని మండల కేంద్రాలలో పాదయాత్ర మొదలు పెట్టనున్నారని ఇది పార్టీలకతీతంగా అందరి కోసం చేస్తున్న పాదయాత్రయని ఈ పాదయాత్రలో మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, ఉద్యమకా రులు,విద్యార్థి, యువజన నాయకులు అందరూ తరలిరావాలని ఆర్డిటికి నిధులనుఆపినఎన్డీఏ ప్రభు త్వంలో భాగస్వామ్యంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వంకి బుద్ధి వచ్చేలా ఈ ఉద్యమం సాగాలని కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి అనంతపురంకి జీవ నాడిలాఉన్నటువంటిఆర్డిటికీఇవ్వాల్సిన అనుమ తులు ఇచ్చేవరకు ఉద్యమాల బాట తప్పదని తలారి రంగయ్య తెలియజేసారు కార్యక్రమంలో

- ఎన్నో వేల మంది విద్యార్థులకు భవిష్యత్తును ప్రసాదించిన ఘనత ఆర్డిటిదే
- ఆర్డిటి సెట్ నిలుపుదల, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే
- సేవ్ ఆర్డిటి - సేవ్ అనంతపూర్ దీక్ష చేపట్టిన మాజీ ఎంపీ తలారి రంగయ్య
- ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ఏ నిధులు నిలుపుదల ముమ్మాటికి కూటమి ప్రభుత్వ కక్షనే
- ప్రధానమంత్రిని కుటుంబంతో కలిసిన మంత్రి నారా లోకేష్‌కి ఆర్డిటి సమస్య కనబడలేదేమో

వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి కార్యదర్శులు అశోక్,గంగ శివుడు యాదవ్ నగర కార్యదర్శులు ఫయాజ్,రఫీ రాహుల్ రెడ్డి, కార్తీక్, మహమ్మద్ భాష ఇంటలెక్చువల్ విభా గపు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శంకరయ్య, రాష్ట్ర కార్యదర్శి తనీషా జడ్పీటీసీ గుగ్గిళ్ళ నాగరాజు దాసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మహానాడుకు తరలి వెళ్లిన ఎంపీపీ పెద్దన్న



**బెలుగుప్ప మే 29 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు, బెలుగుప్ప మండల ఎంపీపీ చిలిబండ్ల పెద్దన్న మహానాడుకు తన స్నేహితులతో కలిసి వెళ్లారు. గత మూడు రోజులుగా కడప జిల్లా కేంద్రంలో జరుగుతున్న మహానాడు సభలో ఆయన పాల్గొన్నారు. మహానాడు సభలో ఉరవకొండఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1983లో తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడుతాను తెలుగుదేశం పార్టీలో చేరారని ఆయన తెలిపారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధినిచూసి,ఆకర్షితులైతెలుగుదేశంపార్టీలో చేరానన్నారు. అంతేగాకుండా తనతోపాటు విడపనకల్లు, వజ్రకరూరు, కూడేరు, మండలాల ఎంపీపీ, జడ్పిటిసిలు కూడా ఉరవకొండ ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌సమక్షంలోతనతోపాటుతెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తన స్నేహితులైన చింతలపల్లి నాగరాజు, శివ శంకర్ నాయుడు లతో కలసి మహానాడుకు వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు.

# మహిళకు రక్తదానం చేసిన ముగ్గురు ఏఐవైఎఫ్ నాయకులు

**కనేకల్ మే 29 మనంన్యూస్ :** మండలంలోని యర్రగుంట గ్రామానికి చెందిన ఓ మహిళ (రాధమ్మ )కు రక్తం పూర్తిగా తగ్గి నాలుగు పాయింట్లు ఉండడంతో తీవ్ర అనారోగ్యానికి గురైనది. ఈ నేపథ్యంలో మెరుగైన చికిత్స కొరకు అనంతపురం గీత ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా అక్కడి రక్తం తక్కువ ఉండడం తోనే తీవ్ర అనారోగ్యానికి గురైనట్టు అక్కడి వైద్యులు నిర్ధారించి రక్తం అవసరమని తెలుపగా, ఆమె బంధువులు ఏఐవైఎఫ్ నాయకులను ఆశ్రయిం చడంతో అప్పటికే గత నాలుగు రోజుల నుంచి అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు రక్తం ఇవ్వడం తో వారు ఆమెకు కావాల్సిన రక్తన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు బంధువులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.రక్తదానం చేసిన వారి వివరాలు ఇలా ఏఐవైఎఫ్ నాయకులు





మాధవ్, దినాకర్. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం మహాదానం కావున ప్రాణాలతో కొట్ట మిట్టడుతూ రక్తం సక్రమంగా లేక అనేకమంది అనేక రకాల రోగాలతో మరణించారణి గుర్తు చేశారు. కావున రక్తం దానం చేయడం అంటే పోయిన ప్రాణాన్ని కాపాడడం. కావున ముఖ్యంగా యువత తాగుడు, వ్యసనాలకు గురికాకుండా ఇలా అనేకమందికి సేవలు అందించాలి. ఆరోగ్య వంతులుగా తీర్చి ఆరోగ్యంగాజీవించాలని అన్నారు. ప్రస్తుతం వ్యస నాల బాట పట్టి యువత సమాజంలో నలుగురికి తోడ్పడే విషయంలో వెనుకడుగు వేస్తున్నారు. అలాంటి సందర్భంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నాయి.ఇందులో భాగంగానే ఇప్పటివరకు చాలాసందర్భాల్లోఅఖిల భారత యువజన సమాఖ్య నాయకులు రక్తం అవసరమైన వారికి పలు హాస్పిటల్స్ కు ఇతర జిల్లాలకు వెళ్లి రక్తం ఇవ్వడం జరిగిందని అన్నారు.ప్రజా ఆరోగ్య రక్షణగా యువత బాధ్యత వహించాలి రక్తదానం చేయడం కోసంఎప్పుడుఏసమయంలోఅవసరమైన ఏఐవై ఎఫ్‌గా ముం దంటాం.ఇప్పటికైనా యువత మంచి ఆలోచ నలతో ముందుకు వెళ్లాలని వారు కోరారు.

# మహానాడుకు పసుపుదళం



**గార్లదిన్నె 29 మనంన్యూస్** : మండలం నుండి భారీ సంఖ్యలో గురువారం నిర్వహిస్తున్న టిడిపి మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి నాయకులు. మర్తాడు గ్రామం నుండి అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య ఆధ్వర్యంలో దాదాపు నూరు మంది టిడిపి శ్రేణులుతో బస్సులో కడప మహా నాడుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గోరుకటి వెంకటేష్ గోసల సుబ్బయ్య , మాదమంచి శ్రీధర్, యూనిట్ ఇన్చార్జి వెంకటేష్ రమేష్ పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

# మద్యం కేసులో వ్యక్తి అరెస్టు

**పుట్టపర్తి మే 29 మనంన్యూస్ :** పుట్టపర్తి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోనినల్లమాడమండలం నీరాలంక పల్లి తాండకు చెందిన వ్యక్తిని అరెస్టు చేసిరిమాండ్కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. డిప్యూటీకమీషనర్అఫ్‌ప్రోహిబిషన్ ఎక్సైజు అనంత పురంవారిఆదేశాలమేరకుమే26న జరిపిన దాడుల లో పారిపోయి తిరుగుతున్న నల్లమాడ మండలం నీరాల వంక తండాకు చెందిన జయ నాయక్ అనే వ్యక్తిని గురువారము అరెస్ట్ చేసి పుట్టపర్తి జేఎఫ్‌సి ఎంకోర్ట్ఎదుటహాజరుపరిచిరిమాండ్‌కు తరలించి నట్లు తెలిపారు. ఈ దాడులలో పుట్టపర్తి ప్రొహిబి షన్ఎక్సైజ్ఇన్స్పెక్టర్ నాగరాజు ,ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ రాముడు, హెడ్ కాన్స్టేబుల్స్ ప్రసాద్, సురేషబాబు, కాన్స్టేబుల్స్‌నరసింహారెడ్డి, మురళి కృష్ణ, పాల్గొన్నారు






# మహానాడుకు బయల్దేరిన టిడిపి నేతలు

**గార్లదిన్నె మే 29 మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్ర మంలో కడపలో నిర్వహిస్తున్న సందర్భంగా గురువారం లోలూరు గ్రామం నుండి మహానాడు మహొత్సవానికి బండి కొండయ్య అనంతనేని చౌదరి , కరణం ఓబులేష్ నాయుడు, డీలర్ నారాయణస్వామి , సూరి నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రతిబింబిస్తూ టిడిపి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పార్టీని సమర్ధవంతంగా నడిపిస్తూ తిరుగులేని శక్తిగా పార్టీని మార్చారన్నారు.



# రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా పాటిల్ శ్రీనివాసులు

**బెలుగుప్ప మే 29 మనంన్యూస్:** రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా బెలుగుప్ప మండలానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ మండల కన్వీనర్ కురుబ పాటిల్‌శ్రీనివాసులును నియమించినట్లు వైయస్సార్ పార్టీ అనంతపురం జిల్లా ఇంచార్జ్ అనంత వెంకట్రామిరెడ్డితెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కురుబ పాటిల్ శ్రీనివాసులను ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. గౌరవనీయులు



జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో మీకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనిఅధికారంలోకితీసుకురావడానికి మనమంతా ప్రజా సమస్యలపై సమిష్టిగా పోరాడుతూ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడానికి కృషి చేద్దామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన కురుబ పాటిల్ శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాపై నమ్మకంఉంచిఇంతటిబాధ్యతను అప్పగించి నందుకురుణపడిఉంటానని అదేవిధంగా అనంత పురం జిల్లా ఇన్చార్జి అనంత వెంకట్రామిరెడ్డి కూడా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో నిస్వార్థంగా మరియు కచ్చితంగా నా సాయ శక్తుల పార్టీ విజయానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# సేవ్ ఆర్డీటీ.. పాదయాత్ర జయప్రదం చేద్దాం



జడ్పీటీసీ సభ్యులు గుద్దెళ్ల నాగరాజు

**అనంతపురం, మే 29, మనంన్యూస్ :** సేవ్ ఆర్డీటీ.. పేరుతో జూన్ 4వ తేదీన మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య తలపెట్టి నియోజకవర్గ పాదయాత్రను జయప్రదం చేద్దామని కంబదూరు మండల జడ్పీటీసీ సభ్యులు గుద్దెళ్ల నాగరాజు పూర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక ప్రెస్క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ.. కరువు జిల్లా అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సంస్థ సేవలు ప్రారంభించారు. మెదట్లో కళ్యాణదుర్గం నియోజకవర్గం గొంచితండాలో ఆర్డీటీ సేవలను ప్రారంభించిందన్నారు. అప్పట్లో చదువులకు దూరం అవుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలను బాసటగా నిలుస్తూ.. ఆర్డీటీ స్కూల్లను స్థాపించిందన్నారు. అలాగే జిల్లాలో విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి గ్రామంలో ఆర్డీటీ స్కూల్స్‌ను కట్టించిందని, అలాగే బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కణేకల్ ప్రాంతాలలో ఆర్డీటీ ఆసుపత్రులను కట్టించి పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించిందన్నారు. ఆర్డీటీ సంస్థ రైతులకు అండగా నిలిస్తూ.. పంట పొలాలలో బోర్లు వేయించి, పండ్ల మొక్కలను నాటించి రైతన్నలకు ఆపన్నహస్తం అందించిందన్నారు. ఆర్డీటీ సంస్థ స్థాపించిన స్కూల్స్‌లో చదివిన అనేక మంది ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. ఇప్పుడు ఆర్డీటీ సంస్థ చేపట్టిన సేవలను ఎఫ్‌సీఆర్ఏ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేసేందుకు కుట్ర చేస్తోందని, అందుకు మనందరం ఆర్డీటీ సంస్థకు అండగా నిలవాల్సిన అవసరం వచ్చిందన్నారు. మనందరం కలిసికట్టుగా ఉండి ఆర్డీటీ సేవలను మళ్లీ జిల్లాలో కొనసాగించేందుకు కలిసికట్టుగా పాటుపడుదామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇద్దరు ఎంపీలు, ముగ్గురు మంత్రులు, 14 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని వారు కూడా ఆర్డీటీ సేవలు కొనసాగించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జూన్ 4 నుండి మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పాదయాత్రను అందరం పాల్గొని విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నారాయణ స్వామి, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ నాయకులు చౌడప్ప, రామగిరి వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో మహా ప్రభంజనం చూడబోతున్నారు

నారా లోకేష్ సారథ్యంలో జరగబోతున్న భారీ కార్యక్రమం - అనంత దేశం ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం మే 29 మనం న్యూస్ ప్రతినిధి:** కడపలో జరుగుతున్న తెలుగుదేశం మహానాడులో మహా ప్రభంజనం చూడబోతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. కడపలో జరుగుతున్న తెలుగుదేశం మహానాడుకు గురువారం అనంతపురం నుంచి భారీ కాన్వాయితో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌బయలుదేరి వెళ్లారు.కార్యకర్తల వాహనానికి ఎమ్మెల్యే రథసారథిగా మారారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగాబస్సు నడుపుతూ మహానాడుకు పయనమయ్యారు.నగరంలోని శివకోటి ఆలయం వద్ద వాహనాలకు పూజలు చేసి ప్రారంభించారు. వంద బస్సులు, వంద చిన్న వాహనాల్లో మహానాడుకు పయనమయ్యారు.నారా లోకేష్ సారథ్యంలో కోటి సభ్యత్వాలతో పార్టీ మరింత బలంగా మారిందన్నారు.కడపలో 7లక్షల మందితో మహానాడు నిర్వహించి చరిత్ర సృష్టించబోతున్నామన్నారు.మహానాడును వీక్షించేందుకు కార్యకర్తల ఉత్సాహంగా కదులుతున్నారని, కార్యకర్తలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా మార్గమధ్యలో సౌకర్యాలు కల్పించామన్నారు.ఈ మహానాడుతో వైసీపీ పునాదులు కూడా కదులుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు.




# వైసీపీ నేత జ్వాలాపురం శ్రీనాథ్ తప్పుడు ఆరోపణలు పట్ల ఖండన

రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డిఎల్ఓ టిడిపి జిల్లా కార్యదర్శి రవిభూషణ్

**రొళ్ల,మే 29,మనంన్యూస్:** బ్రాహ్మణ హితైషి సిఎం నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత జ్వాలాపురం శ్రీకాంత్ చేసిన తప్పుడు వ్యాఖ్యలు పట్ల రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డిఎల్ఓ,శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్.రవిభూషణ్ తీవ్రంగా ఖండించారు.గురువారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూగత ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంక్షేమ సంస్థ,బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఈరెండు సంస్థ ల ద్వారా అమలు చేసిన పలు పథకాలను రద్దుచేసి ఈసంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి బ్రాహ్మణ జాతికి తీరని ద్రోహం చేసిన వైసీపీ ప్రభుత్వ పిచ్చి చేష్టలను చూస్తూ గంగిరెద్దులా తలలుఊపి సాటి బ్రాహ్మణ జాతికి తీవ్రమైన ద్రోహం చేసిన జ్వాలాపురం శ్రీకాంత్ లాంటి, వైసీపీ బ్రాహ్మణ నేతలకులేదన్నారు. 2019-24 మధ్య బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణకో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలను పూర్తిగా నిర్వీర్యం చేసినపుడు మీరు నోరుమూ సుకుని తలఊపి సాటి బ్రాహ్మణ జాతికి మీరు ద్రోహం చేసింది నిజం కా దానన్నారు.వైసీపీ పాలనలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సలహాదారు పదవిలో ఉన్నప్పుడు రాష్ట్రంలోనిపలువిశిష్ట దేవాల యాలలో రథము తగలపడిన సంఘటన, విగ్రహము తల తీసిన ఘటన, రథ ము విగ్రహలు చోరీ అయిన ఘటన, పలు దేవాలయాలు ధ్వంసము చేసిన ఘటన, పలువురు అర్చకుల పై మీ పార్టీ నాయకులు చేసిన దాడులు వీటి అన్నింటిని పిచ్చివాడి చేష్టలుగా చిత్రించిన మీ వైసీపీ ప్రభుత్వ వికృత చేష్టలకునీవు నీపార్టీ మాజీ శాసన సభ్యులు ప్రత్యక్ష సాక్షులు కదనాని అయన నిలదీశారు. నాడుపై అంశాలలో నిందితులను విడిచి పెట్టి బాధితులను పలు ఇబ్బందులకు గురిచేసినప్పుడు బ్రాహ్మణ జాతికి మీరు చేసిన ద్రోహం మర్చిపోయారా? వీటికి సమాధానం చెప్పే దమ్ము మీకు ఉందానని అయన ప్రశ్నించారు.మీ ప్రభుత్వ కాలంలో ఆర్థిక విధ్వంసానికి గురి అయిన ఈ రాష్ట్రంలో ఆర్థికముగా ఎన్నో ఇబ్బందులు వున్నప్పటికీ ఎన్నికల మ్యానిఫ్యాస్టో లో ఇచ్చిన హామీ మేరకు ధూప దీప నైవేద్యం స్కీమ్ క్రింద అర్చకులకి 5 వేల నుంచి 10వేలకు ,10 వేల ఆదాయం ఉన్న వారికి 15 వేలకి పెంచింది అదే విధముగా నిరుద్యోగ వేద పండితులకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలు ప్రకటించి ప్రభుత్వ ఉత్తర్వులు (జిఓ) ఇచ్చి వారి ఖాతాలలో జమ చేస్తున్నది మీ కళ్లకు



కనపడడం లేదా ఏ పదవి లేకుండానే ఈ ప్రయోజనాలు బ్రాహ్మణ జాతి కి సాధించిన నాయకుడు మా నాయకుడు శ్రీ బుచ్చి రాంప్రసాద్ అనే విషయన్ని మీరు తెలుసుకోవాలి జాతి మంచి చెయ్యాలంటే పదవి ముఖ్యం కాదు నా జాతి మంచి చెయ్యాలి అనే మంచి మనస్సు ఉండాలి అటువంటి నాయకుడు మా బుచ్చి రాంప్రసాద్ అంతే కానీ పదవి స్వప్రయోజనాల కోసం స్వంత జాతికి తీరని ద్రోహం చేసినది మీరు మీ పార్టీ కాంతమీరు ఎన్ని కుతంత్రాలు చేసినా ఎన్ని డివియేషన్ పాలిటిక్స్ చేసినా త్వరలో మా చంద్ర బాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం మళ్ళీ అన్నిపథకాలతోబ్రాహ్మణకార్పొరేషన్ ను పునరుద్ధరిస్తుందని అయన ఆశా భావాన్ని వ్యక్తం చేసారు.

# కొత్తగేరిలో కామ్రేడ్ పరిటాల శ్రీరాములయ్య 50వ వర్ధంతి




**చెన్నేకొత్తపల్లి మే 29 మనంన్యూస్:** కామ్రేడ్ వడ్లమూడి కృష్ణారావు మెమోరియల్ కమిటీ ఆధ్వర్యంలో రామగిరి మండలము కొత్తగేరి గ్రామంలో గురువారం కామ్రేడ్ పరిటాల శ్రీరాములయ్య 50 వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పరిటాల సుబ్బయ్య, కామ్రేడ్ లింగన్న, కామ్రేడ్ రామాంజనేయులు కు కామ్రేడ్ శ్రీరాములయ్య విగ్రహం దగ్గర పరిసర గ్రామాల ప్రజలు ఘన నివాళులర్పించారు . కామ్రేడ్ పరిటాల శ్రీరాములు భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, తన ఊపిరి ఉన్నంత వరకు నూతన ప్రజాస్వామ్యాన్ని సమ సమాజ స్థాపన కోసం రాజీలేని పోరాటాలు చేసి అమరవీరుడు అంతేకాకుండా భూస్వామ్య పెత్తందారుల గుండాల చేతిలో దారుణ హత్యకు గురై నేటికీ 50 సంవత్సరాలు అయినది కామ్రేడ్ శ్రీరాములయ్య పీడిత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడు చరిత్ర ఉన్నంతవరకు పేదల గుండెల్లో పదిలంగా ఉంటారు.ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరాములు కుమార్తె జయమ్మ అల్లుడు ధర్మవరపు జయం తప్ప, కామ్రేడ్ వడ్లమూడి కృష్ణారావు మెమోరియల్ కమిటీ సభ్యులు దేవా, సుందరం, ఓబుల్, రాజు , వెంకట్ రాముడు, సురేష్, కేపీ ముత్యాలు, వెంకటేష్, పోతన్న,శీనా, ఓబులేసు, రమణ ప్రజా గాయకులు పాల్గొనడం జరిగింది.

# పిడిఎస్‌యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షునిగా బాబావలి ఎన్నిక



**హిందూపురం మే 29 (మనంన్యూస్):** హిందూపురం పట్టణంలో ఎన్జీవో హోమ్ కార్యాలయంలో విద్యార్థి సంఘం జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా నూతన కమిటీని 21 మందితో ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ అధ్యక్షునిగా బాబావలి ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్య బలోపేతానికి విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా నా ఎన్నికకు సహకరించిన పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులుకి జిల్లా కమిటీకి మరియు పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేశారు.

## అహుడ ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, మే 29 మనంన్యూస్ ప్రతినిధి :** అహుడ ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాలను జాయింట్ కలెక్టర్, అహుడ వైస్ ఛైర్పర్సన్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలించారు. గురువారం అనంతపురం నగరంలోని కొవ్వూరు నగర్ లో కోఆపరేటివ్ సొసైటి వారి స్థలం, కోర్టు రోడ్‌లో ఉన్న ప్రభుత్వ ఐటిఐకి స్థలం,గుత్తి రోడ్డులో తడకలేరు బ్రిడ్జిని ఆనుకొని ఉన్న 7 ఎకరాల స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించి అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా అహుడ ప్రతిపాదించిన అధునాతన స్విమ్మింగ్ పూల్ కోసం రాజీవ్ చిల్డ్రన్ పార్కును అనుకుని ఉన్న స్థలము,కోర్టు రోడ్డు మొదటిలోని ఎన్. హెచ్ బ్రిడ్జ్ కింద ఖాళీ స్థలంలో అహుడ ప్రతిపాదించిన అధునాతన మహిళా టాయిలెట్ కాంప్లెక్స్ స్థలాన్ని జాయింట్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సాగులో కృత్రిమ మేధస్సు రైతుకు సహాయపడేనా?

విజ్ఞానం విత్తనంగా మారిన కాలంలో రైతు విజేతగా నిలవగలడా? – వ్యవసాయంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రైతుకు నూతన దిక్సూచి



**గార్లదిన్నె మే 29 మనంన్యూస్** : మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం మూల స్తంభం. ఇది కోట్లాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా మారింది.
అయినప్పటికీ, వ్యవసాయం ఇప్పటికీ ఆశలతో నిండిన జూదంలా మిగిలిపోయింది. అతివృష్టి, అనావృష్టి ,మారిన వాతావరణ పరిస్థితులు, ధరల అస్థిరత, నాణ్యమైన విత్తనాలు లేకపోవడం, మార్కెట్ సమాచారం కొరత వంటి అనేక సమస్యలు రైతు భవితవ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి.ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ – ఏ ఐ) రూపంలో కొత్త ఆశాకిరణం వ్యవసాయ రంగంలో కనిపిస్తోంది. ఇది రైతుకు , అనుభవ జ్ఞానం, ఆధునిక విజ్ఞానం సమన్వయంతో ముందడుగు వేయడానికి దోహదపడుతోంది.
ఎందుకు అవసరం కృత్రిమ మేధస్సు
వ్యవసాయానికి ఈ రోజుల్లో రైతు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు:వాతావరణ మార్పుల వల్ల పంట నష్టాలు అధిక పెట్టుబడి ఖర్చులు అనిశ్చితమైన మార్కెట్ పరిస్థితులు పంటలపై ముందస్తు సమాచారం, సలహాల లేమి వంటి ప్రధాన సమస్యలు రైతులు సాగులో ఎదుర్కొంటున్నారు.ఈ సవాళ్లను ఎదుర్కొనే ప్రయత్నంలో సాంకేతికత. కృత్రిమ మేధస్సు రైతుకు ఎంతో దోహదపడుతాయి. భవిష్యత్తు వాతావరణ అంచనాలు మట్టిలో పోషకాల విశ్లేషణ ,తెగుళ్లు, వ్యాధుల గుర్తింపు,పంటల ఆరోగ్యం పర్యవేక్షణ,నీటి యాజమాన్యం,మార్కెట్ ధరల విశ్లేషణఇవన్నీ కచ్చితత్వంతో రైతుకు ముందస్తుగానే సులభంగా, చేరవేసే పరిస్థితిని ఏఐ కల్పిస్తుంది.
ఏ ఐ వ్యవసాయానికి తోడ్పడుతున్న ముఖ్య రంగాలు : వాతావరణ విశ్లేషణ
ఏ ఇ ఆధారిత పరికరాలు వర్షపాతం, ఉష్ణోగ్రత, వాతావరణంలోని తేమ, లాంటి ఎన్నో అంశాలను శాస్త్రీయంగా అంచనా వేస్తాయి. దీని ద్వారా: సాగు కాలాన్ని నిర్ణయించటంనీటి నిర్వహణలో ముందస్తు చర్యలు విపత్కర వాతావరణానికి ముందుగానే తగిన ఏర్పాట్లు
మట్టి విశ్లేషణ : స్మార్ట్ సెన్సార్లు, ఏ ఐ పద్ధతుల ద్వారా మట్టిలో పోషకాల స్థాయిని గుర్తించి, దానికి అనుగుణంగా పంట ఎంపిక చేయడం ద్వారా దిగుబడిని పెంచుకోవచ్చు, పెట్టుబడులు తగ్గించుకోవచ్చు
పురుగులు, తెగుళ్ల గుర్తింపు : ఏ ఐ ఆధారిత మొబైల్ యాప్‌లు (ఉదా: ప్లాంటెక్స్) మొక్కల ఫోటోను విశ్లేషించి తెగుళ్లు, వ్యాధులపై తక్షణ సమాచారాన్ని అందిస్తాయి, తద్వారా త్వరితగతిన నివారణ చర్యలు చేపట్టవచ్చు
పంటల ఆరోగ్యం విశ్లేషణ : డ్రోన్ల ద్వారా తీసిన చిత్రాలను ఏ ఐ విశ్లేషించి మొక్కల నీటి అవసరం, పోషక లోపాలు గుర్తించి, సరైన పరిష్కారాలు అందిస్తుంది.
మార్కెట్ ధరల అంచనాలు : గతపు ధరల డేటా ఆధారంగా ఏ ఐ భవిష్యత్తులో వచ్చే ధరలపై అంచనాలను చూపిస్తుంది. ఇది రైతుకు ముందస్తుగా మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించడంలో తోడ్పడుతుంది. అలాగే ఏ పంట వేస్తే మంచి ధరలు పొందవచ్చో ముందుగానే తెలుసుకోవచ్చు భారతదేశంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఏ ఐ సేవలు క్రాపిన్, ఫసల్, దేహత్, అగ్రి నెక్స్ట్ లాంటి కొన్ని దేశీయ సంస్థలు ఏ ఐ ఆధారిత వ్యవసాయ సేవలును ఇప్పటికే రైతులకు అందిస్తున్నాయి.
ఇస్రో ఉపగ్రహ దృశ్యాల ఆధారంగా పంటల పర్యవేక్షణ : గూగుల్ ఎర్త్ ఇంజన్, ఐబి యం వాట్సన్ లాంటి అంతర్జాతీయ టెక్నాలజీలు వ్యవసాయ రంగంలో వినియోగంలో ఉన్నాయి.బెంగళూరులోని సంస్థ అభివృద్ధి చేసిన 'కిసాన్ జిపిటీ' దేశీయ భాషల్లో కేంద్ర, రాష్ట్ర పథకాలపై పూర్తి సమాచారం అందిస్తోంది.
ఏఐ వల్ల రైతుకు కొన్ని లాభాల : దిగుబడుల పెరుగుదల – సరైన సమాచారం ద్వారా ముందస్తు జాగ్రత్తలతో సాగులో అధిక దిగుబడులు పొందవచ్చురసాయన వినియోగం తగ్గింపు – అవసరమైన సమయంలో అవసరమైన చోట మాత్రమే ఆగ్రి ఇన్పుట్స్ ఉపయోగించడం వలన పెట్టుబడి



తగ్గించుకోవచ్చు పంట నష్ట నివారణ – వాతావరణ హెచ్చరికలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ముందుగానే పంట నష్ట నివారణ చర్యలు చేపట్టవచ్చు ఆర్థిక భద్రత – మార్కెట్ ధరల అవగాహన పరిసరాల రక్షణ – మట్టి, నీరు, జీవ వైవిధ్యం పరిరక్షణ చేపట్టవచ్చు
కొత్త వంగడాల సృష్టిలో ఏఐ పాత్ర : వాతావరణ మార్పుల నేపథ్యంలో కరువు, వరదలు పెరుగుతున్నాయి. వీటిని తట్టుకోగల బలమైన వంగడాల అవసరం పెరిగింది. జనరేటివ్ ఏ ఐ సాయంతో:
కొత్త వంగడాల డిజైన్ వేగంగా చేయడంఅధిక దిగుబడులు, వ్యాధుల నిరోధకత కలిగిన రకాలను అభివృద్ధి చేయడంజన్యు సమాచారం ఆధారంగా తగిన మార్పులు సూచించడం జరుగుతుంది
ముందున్న సవాళ్లు : గ్రామీణ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం లోపం, ఏఐ సేవల ఖర్చు ఎక్కువగా ఉండడం,గ్రామాల్లో ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ లాంటి మౌలిక వసతుల కొరత, స్థానిక భాషల్లో ఏ ఐ సేవలు అందుబాటులో లేకపోవడం కృత్రిమ మేధస్సు(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)అనేది కేవలం సాంకేతిక సాధనం మాత్రమే కాదు , రైతు కష్టానికి విలువను చేకూర్చే మార్గం. ఇది మట్టిని చూడగలిగే మెదడు, పంటను అంచనా వేయగలిగే దృష్టి మార్గం . కృత్రిమ మేధస్సు అనేది రైతుకు ప్రత్యామ్నాయం కాదు అది కేవలం రైతు కష్టాన్ని సులభతరం చేయడానికి తోడుగా నిలిచే ఒక సాధనం ఏఐని భవిష్యత్తు ధాన్యాగారంగా భావించి రైతుకు చెరువులో ఉంచాలి అప్పుడే రైతు ఆర్థికంగా ఉన్నత స్థితిలోకి చేరుకోగలడు..
రైతు ఆర్థికాభివృద్ధే దేశాభివృద్ధికి ఆరంభం



**జి. అజయ్ కుమార్**
**సాయ నిపుణులు**

## ఆర్డీటి సంస్థ సేవా కార్యక్రమాలకు ఎఫ్‌సిఆర్‌ను పునరుద్ధరించాలి



**గోరంట్ల మే 29 మనంన్యూస్** : ఆర్డీటి సంస్థ సేవా కార్యక్రమాలకు అందుతున్న ఫారిన్ కాంట్రిబ్యూషన్ (ఎఫ్సిఆరి) ను పునరుద్ధరించాలని పాల సముద్రం ఆర్డిటి సంస్థ సంఘ సభ్యులు గురువారం తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక తాసిల్దార్ మారుతికివినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత 55 ఏళ్లుగాఆర్డీటీసంస్థప్రజలకు సేవలందిస్తోందని,విద్య, వైద్యం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి రంగాల్లో సంస్థ అందిస్తున్న సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగాఉన్నాయని,ఆర్డిటిసంస్థఆవిర్భావంనుంచిపేదల సంక్షేమం, అభివృద్ధి, ఉన్నత విద్య, ఉచిత వైద్య సేవలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని, ఆర్టిటి సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ ఫండ్ రెగ్యులేజేషన్ రాకపోవడంతో పేదలు ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రం ఆర్డిటి సంస్థకు ఫారిన్ ఫండ్ రెగ్యులరేషన్ను వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు

## రోజులుగా పనిచేయని తాగునీటి ప్లాంట్లు

– నీటి కోసం ప్రజల పాట్లు

**అగళి మే 29 మనంన్యూస్ :** మండల కేంద్రంలో గల అగళిలో వారం రోజులుగా మంచినీరు లేక ప్రజలు అనేక పాట్లు పడుతున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్నది చెరువు కట్ట వద్ద ఉన్నది రెండు మంచినీటి సిస్టన్లు అలాగే రామాపురం వద్ద ఉన్న సిస్టన్ కూడా పనిచేయకపోవడంతో పంచాయతీ ప్రజలు మంచినీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు ప్రజలు కుటుంబ అవసరాలకు త్రాగునీటి కోసం పక్క రాష్ట్రం కర్ణాటక కార్పేనహళ్ళి తదితర గ్రామాలకు వ్యయప్రయాసలతో వెళ్లి తీసుకొస్తున్నారు. సంబంధిత అధికారులు సత్వరమే చొరవ తీసుకొని పనిచేయని మంచినీటి ప్లాంట్లను మరమ్మతు చేయించి సమస్యను తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు



## రేపటి నుంచి రాయితీ వేరుశనగ విత్తన రిజిస్ట్రేషన్ ప్రక్రియ

**సింగనమల మే 29 మనంన్యూస్** : శింగనమల మండలల సంబంధిత ఖరీఫ్ –2025 సంవత్సరంకి సంబంధించి మన శింగనమల మండలానికి 1400 క్వింటాళు6 వెరైటీ టిసి జి ఎస్ –1694 వెరైటీ 100 క్వింటాళ్లు వెరసి 1500 క్వింటాల్లు వేరుశనగ విత్తనం కేటాయించడం జరిగింది. ఈరోజు పెరవలి వేస్ట్ నర్సాపురం రాచేపల్లి ఆకులేడు శోధన పల్లి సింగనమల సలకం చెరువు గ్రామాలలో రైతు సేవా కేంద్రాలకు 701.4 క్వింటాళ్లు 6 వెరైటీ చేర్చారు. జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు రేపటి నుండి రైతులకు రాయితీ వేరుశనగ విత్తన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం ప్రారంభించినట్లుమండల వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.



## ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం : సామగ్రి చోరీ..

**గోరంట్ల, మే 29 మనంన్యూస్** : ట్రాన్స్ ఫార్మర్ ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని విలువైన కాపర్ వైర్లు, తదితర ఇనుప సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతు గోరంట్ల పట్టణం లోని రెడ్డి వారి వీధికి చెందిన చెన్నకేశవులు తెలిపాడు,గురువారం తెలవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు రాతి దిమ్మపై ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు గల వైర్లను కత్తిరించి,కిందకు పడవేసి ధ్వంసం చేసి అందులోని విలువైన కాపర్ వైర్లు తదితర ఇనుప సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతు వాపోయాడు,పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.



## ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

**హిందూపురం మే 29 (మనంన్యూస్)** : స్థానిక పట్టణంలో ఉన్న ఆర్ వి మెలోడీస్ ఆర్కెస్ట్రాలో గొప్ప కళాకారుడు అందరికీ ఆదర్శవంతుడు ఎన్టీఆర్ జయంతివేడుకలు బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు రాజ, వసంత, లక్ష్మి ,శారద ,తేజస్విని, గణేష్ ,రామకృష్ణ ,అభినవ ఎన్టీఆర్ ,ఏఎస్ఐ మల్లేష్పాల్గొన్నారు.



# కడపలో వైసీపీ అడ్రస్ గల్లంతవుతుంది

### మహానాడుకు వచ్చిన జన స్పందన అలానే ఉంది – మహానాడు బహిరంగసభలో అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం మే 29 మనం న్యూస్ ప్రతినిధి :** వచ్చే ఎన్నికల్లో కడప జిల్లాలో వైసీపీ అడ్రస్ గల్లంతవుతుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జగన్ రెడ్డి తన ఇలాఖాగా చెప్పుకునే కడప జిల్లాలో నిర్వహించిన మహానాడు గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. చివరి రోజు జరిగిన బహిరంగ సభకు అనంతపురం నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ వాహన ర్యాలీతో, వేలాదిమంది కార్యకర్తలతో కలిసి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కడప జిల్లాలో మహానాడు జరగలేదని,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ల ఆధ్వర్యంలో తొలి సారిగా మహానాడు జరిగిందన్నారు. మహానాడు కడపలో నిర్వహిం చాలన్న రోజు నుంచి నారా లోకేష్ ముందుండి నడిపిం చారన్నారు. మహా నాడు వేదికగా తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నది మొత్తం రాష్ట్రమే కాకుండా దేశంలో అన్ని రాజకీయ పార్టీలు చూశా యన్నారు. గత ఎన్ని కల్లో కడప జిల్లాలో 7సీట్లు తెలుగుదేశం పార్టీ గెలుచుకుం దన్నారు. ఈసారి 10కి 10గెలవడమే కాకుండా రాయల సీమలో 54స్థానాల్లో తమ తెలుగు దేశం విజయం సాధిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. భవిష్యత్ లో చేపట్టబోయే కార్యక్ర మాల గురించి కూడా కడప వేదికగా చెప్పారన్నారు. ముఖ్యంగా రాయలసీమలో ప్రాజెక్టులు, స్టీల్ ప్లాంట్, ఇతర వాటి గురించి ముఖ్య మంత్రి కీలక ప్రకటనలు చేశారన్నారు. ఇటు నారా లోకేష్ కూడా ఇది నా తెలుగు కుటుంబం పేరుతో ప్రకటించిన ఆరు శాసనాల గురించి ఇప్పటికే రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నార న్నారు. మహానాడును ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు వచ్చిన ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేద ప్రజలకు మరింత సేవలు అందించాలి

### లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గౌతమ్



**ధర్మవరం మే 29 మనం న్యూస్:** పేద ప్రజలకు మరింత సేవలు అందించాలని లయన్స్ క్లబ్ గవర్నర్ గౌతమ్ క్లబ్ సభ్యులను కోరారు. గురు వారం పట్టణంలోని ఎర్రగుంట లో గల లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. లయన్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న పలు




సేవలను తెలుసుకొని సభ్యులను అభినందించారు. ఇంతవరకు లయన్స్ క్లబ్ ద్వారా జరిగిన వివిధ సేవా కార్యక్రమాలను తెలుసుకొని మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు.ప్రతి యేటా 360 మందికి కంటి ఆపరేషన్లు చేయించుట, ఉచితంగా అద్దాలను ఇవ్వడంలో జిల్లాలోనే ధర్మవరం క్లబ్ ముందంజలో ఉండడంతో క్లబ్ కమిటీని అభినందించారు. కంటి వైద్య శిబిరాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను కూడా నిర్వ హిస్తే, క్లబ్ కు మరింత గుర్తింపు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇంటర్నేషనల్ క్లబ్ ద్వారా ధర్మవరం లయన్స్ క్లబ్ కు కావలసిన సదుపా యాలు, సహకారాలు తప్పకుండా త్వరలో అంది స్తామని ఆయన హామీ ఇచ్చారు. లయన్స్ క్లబ్ లో సభ్యులు గా చేరేందుకు యువతీ, యువకులు ముందుకు రావాలన్నారు. అనంతరం క్లబ్ గవర్నర్ గౌతమ్,క్యాబినెట్ కార్యదర్శి జనార్ధన్ లను లయన్స్ క్లబ్ వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలాచార్యులు, క్లబ్ వ్యవస్థాపకులు పిట్ట వెంకటస్వామి, రత్న శేఖర్ రెడ్డి, కార్యదర్శి నాగేంద్ర, పళ్లెం వేణు గోపాల్, ఉట్టి శివప్రసాద్, గోశే రాధాకృష్ణ,మేటికల కుల్లాయప్ప, నాగరాజు,రాజు (నేత), తదితర సీనియర్ జూనియర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అమరాపురం మండల బిజెపి అధ్యక్షుడిగా మంజునాథ్



**అమరాపురం,మే 29 ,మనంన్యూస్:** అమరాపురం మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడుగా అమరాపురం గ్రామా నికి చెందిన జవుళి మంజునాథ్ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.మండలం కేంద్రమైన అమరాపురం పట్టణంలోని స్థానిక సరస్వతి విద్యా మందిరంలో గురువారం బిజెపి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా భాజపా ఇంచార్జ్ రమణ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి బడబ్యాగ్ని అమర్ ల సమక్షంలో మండల పార్టీ ఎన్నిక నిర్వహిం చారు. ఈ సమావేశంలో మంజునాథ్ ను మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మండల అధ్యక్షుడిగా మంజునాథ్ ఎన్నికైనందున నియామక పత్రాన్ని ఆయనకు వారు అందించారు. తదనంతరం హాజరైన బిజెపి నాయకులు కార్య కర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీ బలోపే తానికి కృషి చేస్తున్నందున తన సేవలను గుర్తించి నన్ను మండలం అధ్యక్షుడిగా ఎంపిక చేసిన బిజెపి పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ నాగ భూషణ్,మద్దనకుంటహనుమంతరాయప్ప, గురు మూర్తి, దేవరాజు, మహేష్, సాఫ్ట్వేర్ లింగరాజు, దేవగా నపల్లి హనుమంతరాయ, దొడ్డరెడ్డి తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మా భూములకు రక్షణ కల్పించండి..

### జిల్లా కలెక్టర్ కరుణ చూపాలని వేడుకోలు – ప్రెస్ క్లబ్‌లో గోడు వెళ్ళబోసుకున్న కల్లుమడి వెంకట చలపతి




**అనంతపురం, మే 29, మనం న్యూస్ :** ముత్తాతల కాలం నుంచి వారసత్వంగా వస్తున్న తమ భూమిని దొంగ పత్రాలతో ఆక్రమించు కోవాలని చూస్తున్నారని పామిడి పట్టణానికి చెందిన కల్లుమడి వెంకట చలపతి అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురంలోని ప్రెస్ క్లబ్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ.. పామిడి పట్టణ శివారులో సర్వేనెంబర్ 319- 1సీ1లో రెండు ఎకరాల 53 సెంట్లు, అలాగే మరో సర్వేనెంబర్ 319-1సీ3లో 59 సెంట్ల భూమి ఉందని బాధితుడు తెలిపారు. ఆ భూమిని లాయర్ల ముసుగులో ఉన్న సతీష్ కుమార్, కృష్ణమోహన్ అనే ఇద్దరు కబ్జా చేయడానికి తమపై దౌర్జన్యంగా దాడి చేస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. 2010లో మా అమ్మ ఓబులమ్మ పేరు పైన ఉన్న భూమిని దొంగ పత్రాలతో కరీంసాబ్ అనే వ్యక్తి అడంగల్ చేసుకున్నాడని తెలిపారు. అప్పట్లో దీనిపై రెవెన్యూ, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. తమకు జరిగిన అన్యాయం గుర్తించి 2017లో మా అమ్మ ఓబులమ్మకు అనుకూలంగా గుత్తి సివిల్ కోర్టులో తీర్పు వచ్చిందన్నారు. అయినా తమపై తప్పుడు ఆరోపణలతో లాయర్ సతీష్ కుమార్ ఇబ్బందికి గురి చేస్తున్నాడని బాధితుడు వెంకట చలపతి ఆవేదన వ్యక్తం చేశారు. మెకానిక్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న తన పైన తన సోదరుడు మనోహర్ పైన లాయర్ సతీష్ కుమార్, కృష్ణమోహన్లు దాడి చేస్తున్నారని.. వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తమపై కరుణ చూపి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ మాల సంక్షేమ ఐక్య వేదిక అధ్యక్షుడు కోట్ల గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడి రామ్మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న, జిల్లా దళిత రత్నా ఓబులేసు, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే గోవర్ధన్, జిల్లా కార్యదర్శి సురేంద్ర, సమతా సైనికదల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో గార్లదిన్నె మండల నాయకులు






**గార్లదిన్నె మే 29 మనం న్యూస్ :** కడప జిల్లా కేంద్రంలో జరుగుతున్న తెలుగుదేశం మహానాడు సమావేశంకు గార్లదిన్నె మండలం తెలుగుదేశం నాయకులు మర్తాడు మాజీ ఎంపీటీసీ రాజు, చల్లా నాగరాజు, పెనకచెర్ల గ్రామానికి చెందిన గోవిందు, చిరంజీవి శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ చంద్ర బాబు మంచి విజన్ ఉన్న నాయకుడని, ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ఏకైక నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. అలాగే నారా లోకేష్ రాబోయే రోజులలో పార్టీని మరింత ప్రతిష్టపరిచి యువ రక్తాన్ని పార్టీలోకి తీసుకోవడమే గాక రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, తన వంతు కృషి చేస్తున్నాడని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుతూ, కష్టసుఖాలలో నేనుంటానని ముందుకొచ్చితెలుగుదేశంపార్టీకాదుఒక కుటుంబమని, కార్యకర్త నాయకుడని చాటి చెప్పిన ఏకైక యువ నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు.

## మహానాడులో చంద్రబాబును కలసిన చమన్ కుమారుడు



**అనంతపురం మే 29 మనంన్యూస్ :** నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడులో గురు వారం దివంగత మాజీ జడ్పీ చైర్మన్ చమన్ సాబ్ కుమారుడు డాక్టర్ ఉమర్ ముక్తర్ కలిశారు. మహానాడు వేదికగా నారా చంద్రబాబు నాయుడు మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేయడం కోసం చమన్ సాబ్ కుమారుడు టీడీపీ యువనాయకుడు డాక్టర్ ఉమర్ ముక్తార్ ఆయనను కలిశారు.

## యోగాచేద్దాం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం..

**శెట్టూరు మే 29 మనంన్యూస్ :** రాష్ట్ర ప్రజలు మంచి ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం ఈ నెల21నుండి వచ్చే నెల21వరకు అందరం యోగా చేసి మంచి ఆరోగ్యాన్ని మన సొంతం చేసుకోందాం అని ఎంపీడీఓ జిలాన్ భాషా పేర్కొన్నారు. ఈసందర్భంగా మండల పరిధిలోని పెరుగుపాల్యం, తిప్పనపల్లి, ములకలేడు గ్రామ సచివాలయాల్లో పంచాయితీ కార్యదర్శి తిప్పే స్వామి, డిజిటల్ అసిస్టెంట్ విజయేంద్ర లు ఆగ్రామ ప్రజలు యువకులు, విద్యార్థులచేతయోగాసనాలు చేయించి యోగా చేయడంవల్ల పొందే ఉపయో గాలను ప్రజలకు వివరించారు. అందరం ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభు త్వంయొక్కముఖ్యఉద్దేశ్యంఅనివారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆగ్రామాల ప్రజలు విద్యార్థులు యువకులు సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

